క్లుప్తంగా

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



పెద్దపల్లిరూరల్: పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశానని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని (2,3వార్డులు) శాంతినగర్‌లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కౌన్సిలర్లు హనుమంతు, భిక్షపతితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, సాబీర్‌ఖాన్ తదితరులున్నారు.

చెక్కు అందజేత

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన బాలుసాని స్వర్గకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1,50,000 విలువైన ఎల్‌వోసీ చెక్కును సోమవారం (నిమ్స్ హాస్పిటల్)కు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందజేశారు. ఇక్కడ ఆరెల్లి మొండయ్య, తదితరులున్నారు.

నిధులు మంజూరు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నారాయణాపూర్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రవెల్లి వేణుగోపాల్‌రావు తెలిపారు. సోమవారం ఎమ్మెల్సీని కలిసి విన్నవించగా ఎమ్మెల్సీ ఫండ్ నుంచి రూ.5లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు పంపిణీ

సుల్తానాబాద్ : మున్సిపల్ పరిధిలోని శాస్త్రీనగర్‌లో సోమవారం కౌన్సిలర్ రేవల్లి తిరుపతి ఇంటింటా మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది, తదితరులున్నారు.

నియామకం


మహేందర్

సుల్తానాబాద్ : మండలంలోని మియాపూర్‌కు చెందిన ఎర్రంశెట్టి మహేందర్‌ను పెరక కుల కార్పొరేషన్ సాధన సమితి రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించినట్లు రాష్ట్ర చైర్మన్ ఎం. వీరయ్య ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

గోదావరిఖనిటౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సోమవారం వికలాంగులు తమ మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో చేపట్టిన కార్యక్రమానికి తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షుడు గొర్రె రమేశ్ హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మున్సిపల్ కన్వీనర్ ముక్కల శ్రావణ్, ఓదెమ్మ, రాజేందర్, ఎస్‌కె.ఫారూఖ్, ఎస్‌డీ.గౌస్, ఎస్‌కె.గౌస్, సర్వర్, గోపాల్, ఎండీ. నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ ఏఈ కార్యాలయాన్ని సోమవారం ఎస్ఈ బొంకూరి సుదర్శన్ పరిశీలించారు. గతంలో సెంటనరీకాలనీ టీ2-1 క్వార్టర్‌లోని కార్యాలయం సబ్‌స్టేషన్ ఆవరణలో గల నూతన కార్యాలయానికి తరలించారు. అనంతరం ఎస్ఈని అధికారులు శాలువా కప్పి అందించి సన్మానించారు. కార్యక్రమంలో మంథని డీఈ శివరాములు, ఏడీఈ విజయ్‌పాల్ సింగ్, సతీశ్, సత్యం, ఉప్పు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి అన్నపూజ

సుల్తానాబాద్ : మండల కేంద్రంలోని శివాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా స్వామివారికి అన్నపూజ కార్యక్రమాన్ని శివాలయం కమిటీ చైర్మన్ సత్యనారాయణ దంపతులు నిర్వహించారు. క్షీరాభిషేకం, రుద్రాభిషేకంతో పాటు స్వామివారిని పువ్వులతో అలంకరణ చేసి మొక్కులు చెల్లించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

బీఎస్పీతోనే బహుజనులకు న్యాయం

సుల్తానాబాద్‌రూరల్: బీఎస్పీతోనే బహుజనులకు అన్నివిధాలా న్యాయం జరుగుతుందని బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న అన్నారు. మండలంలోని రేగడి మద్దికుంటలో సోమవారం మన ఊరు-మన ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కార్యవర్గ సభ్యులు బాబు, తదితరులున్నారు.

గొర్రెల పంపిణీ

ఓదెల: రెండో విడతలో భాగంగా ఓదెలలో 12 మందికి గొర్రెల యూనిట్లను ఎంపీపీ కునారపు రేణుకదేవి సోమవారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ చిన్నస్వామి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కన్నంవేసి.. రూట్ మార్చి..

- కారంనీళ్లు చల్లి పోలీసులకు చిక్కకుండా ఎత్తుగడ
- ఫింగర్ ప్రింట్స్, డాగ్‌స్క్వాడ్‌కు దొరకకుండా జాగ్రత్త
- ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు


వేలిముద్రలు సేకరిస్తున్న అధికారులు

గోదావరిఖని(రామగుండం): ఇళ్లకు కన్నం వేస్తున్న దొంగలు తమ ఆచూకీ తెలియకుండా కొత్త ఎత్తుగడ వేస్తున్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్తమార్గాలను చూసుకుంటున్నారు. చోరీకి పాల్పడిన తర్వాత పోలీసులకు ఆనవాళ్లు దొరకకుండా వేలిముద్రలను కారంనీళ్లతో కడిగి శుభ్రం చేస్తున్నారు. ఫలితంగా డాగ్‌స్క్వాడ్స్, వేలిముద్రల నిపుణులు వచ్చినా నిందితుల ఆనవాళ్లు లభించడం లేదని తెలుస్తోంది. ఇటీవల గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పలు చోరీలను పరిశీలిస్తే ఇలాంటి ఘటనలే కనిపిస్తున్నాయని అంటున్నారు.

ఆనవాళ్లు లేకుండా..

చోరీకి పాల్పడుతున్న దొంగలు ఆనవాళ్లు దొరకకుండా జాగ్రత్త పడుతున్నారు. రెండు రోజుల కిందట యైటింక్లయిన్‌కాలనీలో రెండు సింగరేణి క్వార్టర్లలో చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో విలువైన వస్తువులను దొంగిలించలేదు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వారం క్రితం కూడా మరో చోరీ జరిగింది. ఈ సంఘటనలో మాత్రం దొంగలు తమ ఆచూకీ తెలియకుండా వేలిముద్రలను కారంనీళ్లతో కడిగి వెళ్లిపోయారు. డాగ్‌స్క్వాడ్ వచ్చినా వారి కదలికలను మాత్రం గుర్తు పట్టకపోవడం విశేషం.

చోరీలపై దృష్టిసారించిన పోలీసులు

వరుస చోరీలు జరుగుతుండడం.. నిందితులు కారంనీళ్లు చల్లి వెళ్తుండడంపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. దొంగల ఎత్తుగడలను ఛేదించేలా పోలీసులు ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నారు. చోరీలు జరిగిన ప్రాంతాల్లో సీసీ పుటేజీలు పరిశీలించడంతోపాటు చోరీ జరిగిన ఇళ్ల వద్దకు డాగ్‌స్క్వాడ్, వేలిముద్రల నిపుణుల రప్పించి నిందితుల వివరాలను రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మళ్లీ చోరీలు జరగకుండా పోలీసులు పెట్రోలింగ్ పెంచారు.

ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం ఇవ్వండి


దరఖాస్తు అందజేస్తున్న జాకీర్ హుస్సేన్

జూలపల్లి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్టూనిస్టులకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించాలని కార్టునిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ కోరారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మండలంలోని తెలుకుంట మాజీ ఎంపీటీసీ, పద్మశాలీ నేత, కార్టునిస్టుల రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యదర్శి, వేముల రాజమౌళికి బీజేపీ పెద్దపల్లి టికెట్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందించారు. కార్టూనిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు ఉన్నారు.

రామగుండం అభ్యర్థిగా రఘుబాబు దరఖాస్తు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు టికెట్ ఇవ్వాలని పార్టీ యువమోర్చా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు కాంపల్లి రఘుబాబు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. రామగుండం అసెంబ్లీ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశాడు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి


వినతిపత్రం అందిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండిలో శ్రీ చిలుకల రామేశ్వరాలయం పునరుద్ధరణ పనులకు నిధులు కేటాయించాలని తహసీల్దార్ రామ్మోహన్‌రావుకు ఆలయ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఆలయ గర్భగుడిలోకి వర్షపు నీరు చేరుతోందని, భక్తుల సౌకర్యార్థం వంటశాల, కల్యాణ మండపం, ఆలయం చుట్టూ ప్రహరీతో పాటు అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కుమార్, తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

✦బార్ అసోసియేషన్ నుంచి తొలగింపు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి బార్ అసోసియేషన్ నుంచి న్యాయవాది శిరీష రాణిని మూడేళ్ల పాటు తొలగిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లకిడి భాస్కర్, రెడ్డి శంకర్ తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మీమనోహర్‌రావు మృతికి సంతాపంగా విధులను బహిష్కరించాలన్న నిర్ణయాన్ని ఉల్లంఘించిందని పేర్కొన్నారు.

✦ఏకగ్రీవ ఎన్నిక

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జెట్టి లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం కార్యాలయంలో సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సబ్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. 9 మంది డైరెక్టర్లు జెట్టి లక్ష్మణ్, ఈర్ల మహేశ్, కూనారం రాజు, ఆర్ల రాజేందర్, జెట్టి రవి, కొమురయ్య, వెంకటేశ్, ఈర్ల చిన్న మహేశ్, భూమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా జెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కునారం రాజు, ప్రధాన కార్యదర్శిగా మహేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

✦బీసీ సంక్షేమ సంఘం సమావేశం

ఎలిగేడు: మండలంలోని లాలపల్లిలో బీసీ సంక్షేమ సంఘం నాయకుల సమావేశం సోమవారం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం భవనం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు.

✦ధర్నాకు తరలిరావాలి

రామగుండం: లోకో పైలెట్స్, అసిస్టెంట్ లోకో పైలెట్ల సమస్యల సాధనకు కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం సికింద్రాబాద్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నాకు భారీగా తరలిరావాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ రామగుండం బ్రాంచ్ చైర్మన్ రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

✦యూరియా కొరత లేదు

కమాన్‌పూర్: మండలంలో యూరిత కోరత లేదని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా నిల్వలను తనిఖీ చేశారు.

✦అంగన్‌వాడీల నిరసన

మంథని: తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంథని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. అంగన్‌వాడీటీచర్స్, హెల్పర్స్ జేఏసీ నాయకులు జ్యోతి, సీఐటీయూ నాయకుడు రాజా రత్నం, బూడిద గణేశ్ అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి ఉద్యోగులకు మద్దతుగా దీక్షలో పాల్గొనఅన్నారు.

✦సమ్మెలో పాల్గొనం

పెద్దపల్లిరూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెలో తాము పాల్గొనబోమంటూ బీఆర్టీయూ రాష్ట్ర నాయకురాలు మండల విమల, జిల్లా అధ్యక్షురాలు సరళ తెలిపారు. సీడీపీవో కవితకు వినతిపత్రం అందజేశారు.

✦ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

జూలపల్లి: ఎరువులను అధిక విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఏఈవోలు తదితరులున్నారు.

✦యువతి వివాహానికి ఆర్థికసాయం

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌కు చెందిన పేదింటి యువతి పల్లెపు వాణి వివాహానికి కాంగ్రెస్ నాయకులు తువ్వ సతీశ్‌యాదవ్, అరుకాల సతీశ్ ఆర్థికసాయం అందజేశారు. సోమవారం వాణి వివాహానికి హాజరై రూ.5వేలు అందజేశారు. వారివెంట నాయకులు తదితరులున్నారు.

✦ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

జూలపల్లి: పేషెంట్స్ సేఫ్టీ వీక్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో సోమవారం మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి రోగులకు అవగాహన కల్పించారు. రోగుల ఇళ్లకు వెళ్లి మందులు పంపిణీ చేశారు. అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

✦ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

రామగిరి: ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించి పంటలు సాగుచేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని కల్వచర్లలో యాదగిరి శ్రీనివాస్ వ్యవసాయక్షేత్రంలో రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడీఏ మురళి, కేవీకే శాస్త్రవేత్త కిరణ్, కమాన్‌పూర్ ఏవో ప్రమోద్, పాల్గొన్నారు.

✦మత్స్య సంఘాలకే ఇవ్వాలి

ప్రభుత్వం ఉచితంగా అందచేస్తున్న చేప పిల్లల పథకాన్ని మత్స్యశాఖ సంఘాలకే ఇవ్వాలని ముత్తారం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి పేర్కొన్నారు. ముత్తారం పెద్దమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు అనుము చంద్రయ్య, నరేడ్ల రమేశ్, సదానందం, మత్స్యశాఖ సంఘం సొసైటీ అధ్యక్షుడు నీరేటి రవి, తదితరులున్నారు.

✦ఎంపీపీ సమావేశం

ధర్మారం: వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ ముత్యాల కరుణ శ్రీ అన్నారు. మండలంలోని నందిమేడారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో సోమవారం వైద్యాధికారి అనుదీప్ ఆధ్వర్యంలో ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ హాజరై రోగులకు అందిస్తున్న సేవలతోపాటు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిరుపతి, సర్పంచులు రాజయ్య, మల్లేశం, వైద్యాధికారి సుష్మిత, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

✦కుష్ఠువ్యాధిపై అవగాహన

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో సోమవారం వైద్యసిబ్బంది కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు.

✦అవకాశం ఇస్తే..అభివృద్ధి చేస్తా

గోదావరిఖని: ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీచేయనున్నట్లు నాయకులు గోపు ఐలయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఒక్కసారి అవకాశమిస్తే అభివృద్ధి చేస్తానన్నారు.

✦పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కమాన్‌పూర్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ నీలం సరిత అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పలు వార్డుల్లో వైద్యసిబ్బందితో కలిసి పర్యటించారు.

వృత్తి విద్యా కోర్సులకు పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ: 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 13న యైటింక్లయిన్‌కాలనీ సెక్టర్-3 సింగరేణి పాఠశాలలో వృత్తి విద్యా కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్జీ-2 సింగరేణి సేవా సమితి అండ్ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ వారి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కు సంబంధించిన కోర్సులు నేర్చుకున్న పలు గ్రామాలకు చెందిన మహిళలు ఉదయం 10 గంటలకు పరీక్షకు హాజరుకావాలని ఆర్జీ-2 అఫీషియేటింగ్ డీజీఎం పర్సనల్ అండ్ అధికారి ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ తెలిపారు.

పర్మినెంట్ చేయాలి

పెద్దపల్లిరూరల్: సర్వశిక్ష ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని టీఎస్‌సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ కోరారు. సోమవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన

అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.

మెరిట్ స్కాలర్‌షిప్ అందజేత

గోదావరిఖని: మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కును ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ సోమవారం అందజేశారు. ఓసీపీ-3లో మోటార్‌మెకానిక్‌గా పనిచేస్తున్న వెన్నం సురేశ్ కుమారుడు సాయిసందీప్ నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. 2022-23 విద్యాసంవత్సరానికి గాను రూ.10వేలు ట్యూషన్ ఫీజు కోసం చెక్కు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, ఎస్‌ఓటూ జీఎం అబ్దుల్‌సలీం, బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

రామగుండం: కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.40 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ కౌశిక లత ప్రారంభించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగప్రసాద్, దారంగుల కుమార్, జర్పుల శ్రీనివాస్, రాకేశ్, అనసూర్య, శ్రీనాథ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ జోడోయాత్ర

రామగుండం: కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని పాములపేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. కాగా పలువురు వృద్ధులు డీసీసీ అధ్యక్షుడు ఠాకూర్‌ను ఎమ్మెల్యేగా గెలవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రామగుండంలోని జెన్‌కో బీ-థర్మల్ విద్యుత్ కేంద్రం పునరుద్ధరిస్తామని, అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలోని చివరి ఆయకట్టుకు రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరందిస్తామన్నారు. అయోధ్యసింగ్‌ఠాకూర్, కార్పొరేటర్ ఎండీ.ముస్తాఫా, బొద్దుల శంకర్, ఈదునూరి హరిప్రసాద్, ఈసంపెల్లి అంజులు, నస్రీన్‌బేగం, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, రషీద్ తదితరులున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్

మంథని: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బూడిద శంకర్‌ను నియమించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వీరిద్దరు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్: ఈనెల 13, 14 తేదీల్లో మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించే మండల స్థాయి క్రీడాపోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న బాలికలకు, 14న బాలురకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, 14న బాలికలకు అథ్లెటిక్ పోటీలుంటాయన్నారు. పాల్గొనే జట్ల వివరాలను 12న పీఈటీలు సదయ్య, దుర్గాప్రసాద్, కుమార్‌కు తెలపాలని కోరారు. పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చందర్


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతినగర్: రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులకు, కార్యకర్తకలకు సూచించారు. ఆదివారం రాత్రి ఎన్టీపీసీ శ్రీ మయు గ్రాండ్ లో అంతర్గాం మండలం రాయదండి, పెద్దంపేట గ్రామానికి చెందిన యువకులు సర్పంచ్ ధర్మాజీ కృష్ణ ఆధ్వర్యంలో కోయిలాల మహేశ్, పల్లికొండ సాయికుమార్, గుమ్ముల సాయి, రాజు, వెంకటేశ్, కొలిపాక అజయ్ పలువురు పార్టీలో చేరగా వారికి కండువాలను కప్పి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చందర్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

నియోజకవర్గంలో చందర్ రెండోసారి విజయం సాధించాలని ఐదో డివిజన్ కార్పొరేటర్ కల్వచర్ల కృష్ణవేణి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మల్కాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు.

బీఆర్ఎస్‌లోకి పలువురు నాయకులు..

మంథని: నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. సోమవారం మండలంలోని ఎగ్లాస్‌పూర్‌కు చెందిన వార్డ్ మెంబర్ దంకరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూడిద గట్టయ్య, మేకల తిరుపతి, సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎగ్లాస్‌పూర్‌లో, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. .గాజులపల్లికి చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు


కండువా కప్పుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎస్ రాజ్‌ఠాగూర్

మంథని: ముత్తారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడవి శ్రీరాంపూర్‌కు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం మంథనిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల శాఖ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్..

గోదావరిఖని: 47వ డివిజన్ అడ్డగుంటపల్లికి చెందిన ఎంజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మేకల హరికృష్ణ అతని అనుచరులు సోమవారం కాంగ్రెస్‌లో చేరగా వారికి డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో చిట్టవేన గట్టయ్య, కారె నర్సయ్య, పర్వతాలు, శ్రీనివాస్, చింతల సంతోష్, హరీశ్, పర్శరాములు, ఆరిఫ్, సుధాకర్, మణికంఠ, రాజేందర్, శ్రీకాంత్ తదితరులున్నారు. నాయకులు మహం కాళిస్వామి, చుక్కల శ్రీనివాస్, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న చైర్మన్ నియామకం ఎప్పుడో ?

ఓదెల: జిల్లాలోని ప్రముఖ దేవస్థానమైన ఓదెల మల్లికార్జునస్వామి చైర్మన్ నియామకానికి ఎదురు చూపులు తప్పడం లేదు. జిల్లాకేంద్రానికి చెందిన మేకల మల్లేశం యాదవ్ పదవికాలం జూలైతో ముగిసింది. కొత్త చైర్మన్ నియామకానికి దేవాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ గడువు కూడా ఈనెల రెండో తేదీతో ముగిసింది. మరోవైపు పాలకవర్గం లేకుండానే ఆలయంలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయితే కోనేరు, గదుల నిర్మాణాలు, అదనపు ఆలయాల నిర్మాణాలు తమ హయాంలోనే జరిగాయని, తిరిగి తమకే అవకాశం కల్పించాలని పాత పాలకవర్గం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పెద్దపల్లికి చెందిన పోసాని శ్రీనివాస్ తనకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేకు విన్నవించుకుంటున్నట్లు సమాచారం. ఓదెలకు చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కూడా చైర్మన్ పీఠం ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు తెలిసింది. పాలకవర్గం లేకపోవడంతో మూడునెలలుగా అభివృద్ధి జరగడం లేదని భక్తులు అంటున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిలారపు పర్వతాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి దాడి సంతోష్ జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్‌ను కోరారు. సోమవారం పార్టీనాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. జూలపల్లి పీహెచ్‌సీ వైద్యుడు, సిబ్బంది సకాలంలో విధులకు రావడంలేదని, ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విధులకు హాజరుకాని వైద్యుడిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రాజేశ్వర్‌రావు, సంపత్‌రావు, రాజంమహంత, తిరుపతి, సంపత్‌రెడ్డి, శ్రీకాంత్, సంపత్, సతీశ్, కిరణ్‌కుమార్, ప్రభాకర్, హర్ష తదితరులున్నారు.

బీజేపీలో చేరిక


పార్టీలో చేరిన వారితో సునీల్ రెడ్డి

మంథని: తెలంగాణ ఉద్యమకారులు ముడతనపల్లి ప్రభాకర్, తాటి కొంఐ లింగయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్ల, నాచారం , మంథని మండలం గోపాల్ పూర్ కు చెందిన పలువురు మహిళలు, యువత సుమారు 150 మంది బీజేపీలో చేరారు. సోమవారం మంథనిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల శాఖ అధ్యక్షుడ రాజేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మౌనిక అసెంబ్లీ కన్వీనర్ మల్కమోహన్ రావు, రామగిరి మండల ఇన్‌చార్జి ఎడ్ల సదాశివ్, తదితరులున్నారు.

కార్యవర్గం ఎన్నిక


రాజమల్లు

గోదావరిఖనిటౌన్: పద్మశాలీ సేవా సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా నూతన కార్యవర్గాన్ని సోమవారం మార్కండేయ కాలనీలోని శివాలయం ఆవరణలో ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి సిరిమల్ల జయరాములు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా సిరిమల్ల జయరాములు, అధ్యక్షుడిగా బండారి రాజమల్లు, ఉపాధ్యక్షులుగా సిరిపురం నర్సయ్య, బల్ల శివశంకర్, నారాయణ, రమేశ్, వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దామోదర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీరాముల సత్యనారాయణ, రమేశ్, నామని చంద్రమోహన్, బండి రాజారాం, కోశాధికారిగా అన్నల్‌దాస్ శ్రీనివాస్, ముఖ్య సలహాదారు, ప్రత్యేక ఆహ్వానితులు, న్యాయ సలహాదారు, ప్రచార కార్యదర్శులను ఎన్నుకున్నారు. యువజన సేవాసంఘం అధ్యక్షుడిగా మాటేటి సతీశ్, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రవీందర్, కోశాధికారిగా బొద్దుల వేణును ఎన్నుకున్నారు.

తహసీల్దార్ పూజలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి శ్రీ చిలుకల రామేశ్వరాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా అంతర్గాం తహసీల్దార్ రామ్మోహన్‌రావు పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ తహసీల్దార్‌ను సత్కరించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాన్నారు.